చైనా జానపద కథలు



# పిట్ట చెప్పిన కథలు

# పిట్ట చెప్పిన కథలు

## చైనా జానపద గాథలు

అనువాదం

**అన్విత**



ప్రచురణ

కావ్య
పబ్లిషింగ్ హౌస్



తొలి ప్రచురణ : జూన్, 2013

ISBN: 978-93-83057-04-7

ప్రచురణ

**కావ్య పబ్లిషింగ్ హౌస్**

12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,

ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,

గోకుల్‌నగర్, తార్నాక,

సికింద్రాబాద్ - 500 017.

ఫోన్ : 9989599135

email : kavyaph11@gmail.com

For eBOOK: kinige.com

ప్రతులకు

మంచి పుస్తకం, తార్నాక, సికింద్రాబాదు, ఫోన్: 9490746614.

email: info@manchipustakam.in

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.

నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.

మైత్రీ బుక్‌హౌస్, విజయవాడ.

***వెల రూ. 60/-***

ముద్రణ

చరిత ఇంప్రెషన్స్

హైదరాబాద్ - 500 020.



# విషయసూచిక


| | |
|---|---|
| ప్రజల మనిషి | 5 |
| జిత్తులమారి నక్క | 10 |
| పిట్ట చెప్పిన కథలు | 18 |
| చిలుక గోరింక | 25 |
| పొడుగు జడ అమ్మాయి | 36 |
| మోలా | 45 |
| చిట్టితల్లి బుల్లిరాజు | 53 |
| కీలుగుర్రం | 60 |
| వలలో చిక్కిన నల్లదొంగ | 73 |
| నసీరుద్దీన్ చెప్పిన అల్లి బిల్లి కథలు | 75 |



# ప్రజల మనిషి

*మంగోలియా జానపద గాథ*

హైలిబు అంటే ఎవరని అడిగితే ఆ ఊళ్ళో వాళ్ళంతా– మా వాడే, గురి తప్పని విలుకాడు, మాంచి వేటగాడు అనంటారు. వేటలో ఏం దొరికినా హైలిబు తనతోటి వారితో పంచుకునేవాడు. ఆ ఊరివారికందరికీ అందుకే హైలిబు అంటే అంత గౌరవమూ, ప్రేమ.

ఒకరోజు ఎప్పటిలా అడవిలో వేటకి బయల్దేరాడు హైలిబు. దారిలో చెట్టుకింద చుట్ట చుట్టుకొని పడుకొని ఉన్న తెల్లపాము కనిపించింది. ఏ మాత్రం అలికిడి అయినా పాము లేస్తుందేమోనని హైలిబు నెమ్మదిగా దాన్ని దాటుకుని పోతున్నాడు. ఆకాశం నుంచి ఒక కొంగ పాముని గమనించి చటుక్కున దాన్ని ముక్కున కరుచుకొని పైకెగిరింది. మేలుకొన్న పాము "కాపాడండి, కాపాడండి" అని అరుస్తోంది.

మరుక్షణంలో హైలిబు గురిచూసి కొంగపైకి బాణం వదిలాడు. భయంతో ఆ కొంగ పాముని జారవిడిచి ఎటో ఎగిరిపోయింది. ఆ పాము దగ్గరకు వెళ్ళి "పో... పో... ఇంటికిపోయి మీ అమ్మా నాన్నలని కలువు. ఇంక ఇక్కడ ఉండకు" అన్నాడు. సరేనంటూ తలూపి ఆ తెల్లపాము పొదల్లోకి జారుకుంది. హైలిబు తన వేటలో ముందుకు సాగాడు.

* * *

ఎప్పటిలానే హైలిబు మళ్ళీ వేటమార్గం పట్టాడు. అయితే నిన్న పాము చుట్టలు చుట్టుకుని ఉన్నచోట ఇవాళ గుంపులు గుంపులుగా పాములు చేరి

హైలిబు దారికి అడ్డొచ్చాయి. అప్పుడు నిన్నటి ఆ తెల్లపాము హైలిబు ముందుకు వచ్చి ఇలా అంది –

“పాములరాజుని డ్రాగన్ కింగ్ అంటారు. ఆ రాజు కూతురిని నేను. నన్ను గుర్తుపట్టలేదా? నిన్న ఆ కొంగబారినుంచి నన్ను కాపాడావని తెలిసి మా అమ్మా నాన్న మిమ్మల్ని చూడాలని తహతహలాడుతున్నారు. మీ కోసం చిన్న విందు ఏర్పాటు చేస్తున్నారు. మిమ్మల్ని తిరిగి పంపేటపుడు మా వాళ్ళు మీకు ఎన్నో కానుకలు ఇస్తామంటారు. అవేవీ వద్దంటూనే, చివరికి మా నాన్న నోట్లో ఉండే రత్నం కావాలని అడగండి. అది మీ చేతికొచ్చాక, దాన్ని మీరు నోట్లో పెట్టుకుంటే సమస్త జీవరాసులు ఏం మాట్లాడుకునేది మీకు ఎప్పటికప్పుడు తెలిసిపోతుంటుంది. మీ వేట చాలా సులువవుతుంది. అయితే ఈ రహస్యం రెండో కంటికి తెలియనంతకాలమే మీరు క్షేమంగా ఉంటారు. పొరపాటున ఎవరికైనా చెప్పారో ... ఆ మరుక్షణమే మీరు శిలలా మారిపోతారు.”



హైలిబు సరేనన్నాడు. తనకూ బాగా ఆసక్తి పెరిగింది. ఆ పాముల వెనుకనే హైలిబు నడిచాడు. ఒక పెద్ద గోడకున్న దర్వాజా దగ్గర అంతా ఆగారు. అప్పుడు ఆ నాగరాజు కూతురు, “హైలిబు... మీరిక్కడే ఉండండి. మా అమ్మా నాన్న మా ధనాగారపు దర్వాజా లోపల మీ రాకకోసం ఎదురుచూస్తుంటారు. ఏ క్షణాన్నైనా వాళ్ళు దర్వాజా బయటకు రావచ్చు” అంది.

తమవాళ్ళు వస్తున్న అలికిడి విని రాజు రాణి బయటకు వచ్చారు. హైలిబుని సాదరంగా ఆహ్వానించారు. తమ సంపదలు నిలువచేసే ధనాగారాల వద్దకి తీసుకెళ్ళారు. తనకు కావల్సినంత సంపదని తీసుకోమని హైలిబుని అడిగారు. తాము ఎంతిచ్చినా, తమ కూతురి ప్రాణం కాపాడిన దానికి సమానం కాబోదన్నారు.

రత్నాలు, వజ్రాలు, వెండి, బంగారాలు ఇంకా ఎన్నో అమూల్యమైన సంపదలను నిల్వచేసిన గదులను ఒకటొకటిగా హైలిబుకి చూపించారు. హైలిబు చాలా నిరాసక్తంగా నిర్లిప్తంగా వాటివంక చూశాడు. ఆ నాగరాజుకి హైలిబు ధోరణి అర్థం కాలేదు. ఇంకొకరింకొకరైతే ఇంతటి సంపదని చూసి కళ్ళు తేలేసేవారు. విషయం ఏమిటో హైలిబునే అడగాలనుకున్నారు. “బాబూ హైలిబు! ఇవేవీ నీకు ఆసక్తిని కలిగించలేదా? పోనీ నీకు ఇష్టమైనది ఇంకేమైనా ఉంటే చెప్పు... ఏడేడులోకాలు చుట్టివచ్చైనా దాన్ని నీకు ఇస్తాము...”

ఇక హైలిబుకి సమాధానం చెప్పక తప్పలేదు.

“నాగరాజా! మీ పెద్దమనసుకు నేను నమస్కరిస్తున్నాను. ఇంతవిలువైన సంపదని నేను ఏం చేసుకోను? నేను ఒక మామూలు వేటగాడిని. మీరు నాకు ఏమైనా సరే కానుక ఇవ్వాల్సిందే ననుకుంటే, తమరి నోటిలో ఒక రత్నం ఉంది కదా, దాన్ని ఇవ్వండి. జీవితాంతం మిమ్మల్ని గుర్తు చేసుకుంటుంటాను.”

నాగరాజుకి ఏం చెయ్యాలో పాలుపోలా! మాట తప్పాలా లేక రత్నం ఇవ్వాలా?... చివరికి నోటిలోంచి రత్నాన్ని తీసి హైలిబు చేతిలో ఉంచాడు. చివరగా ఒకరి కొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. నాగరాజు బృందం కోటలోకి వెళ్ళిపోయారు. హైలిబు ఊరిబాటపట్టాడు. దారిపొడుగునా నాగరాజు

కూతురు చెప్పిన హెచ్చరికని గుర్తు చేసుకుంటూనే ఉన్నాడు.

హైలిబు జీవితం ఆ క్షణంనుంచే మారిపోయింది. తానెక్కడ ఉన్నా అక్కడ చేరువలో ఉన్న పక్షులు, జంతువులు ఏమి మాట్లాడుకుంటున్నాయో తెలిసిపోతోంది. వాటిజాడ చాలా తేలిగ్గా పసిగట్టగలుగుతున్నాడు. ఇప్పుడు హైలిబుకి వేట చిన్నపిల్లవాడి ఆటలాగా అయింది.

* * *

రోజులు గడుస్తున్నాయి. సంవత్సరాలు దొర్లిపోతున్నాయి. ఒకరోజున ఆకాశంలో పిట్టల సంభాషణ చెవిన పడింది. ఆ ప్రదేశంనుంచి ఇక తాము చాలాదూరం వెళ్ళిపోవాలని, అలా అందరినీ హెచ్చరించాలని మాట్లాడు కుంటున్నాయి. ఆ మర్నాడే తీవ్రస్థాయిలో భూకంపం రానున్నదని, పర్వతం బద్దలై నీరు పైకి ఎగజిమ్ముతుందని, నీటి ప్రవాహంలో గ్రామం కొట్టుకుపోతుందని ఆ పిట్టల సంభాషణవల్ల హైలిబుకి అర్థమయింది.

ఇక ఆ పూటకి వేట ముగించి హైలిబు ఊరిబాట పట్టాడు. గ్రామస్తులందరినీ సమావేశపరిచి తనకు తెలిసిన ఉపద్రవం గురించి వాళ్ళని హెచ్చరించాడు. వెంటనే మీరంతా ఇక్కడినుంచి ఖాళీచేసి దూరంగా వెళ్ళకపోతే అందరూ సజీవ జలసమాధి అవుతారు అని వివరించాడు. హైలిబు మాటలు ఎవరికీ నమ్మబుద్ధి కాలేదు! ఇంత ప్రశాంత వాతావరణం ఒక్కసారిగా మారిపోయి భూకంపాలు, జలప్రళయం రావడమేంటని గ్రామస్తులు గుంజాటన పడ్డారు. హైలిబు ఎక్కడో పొరబడ్డాడని అనుకున్నారు. అతని మంచితనం మీద నమ్మకం ఉన్నా, ఆ మాటలని వాళ్ళు నమ్మలేకపోయారు.

ఇక లాభంలేదని హైలిబు వాళ్ళతో చివరిమాటగా అన్నాడు– "ఈ మధ్య జరిగిన కొన్ని పరిణామాలు, సంఘటనలు, అలానే నాలోనే దాచుకున్న రహస్యం మీకు చెబితేనేగాని మీరు నన్ను నమ్మేలా లేరు. అప్పుడుగాని ఊరు బతికి బట్టకట్టదు. ఆ విషయాలు చెప్పడమంటే నేను నా చావుని కోరి తెచ్చుకోవడమే అవుతుంది. నా చావు మీ కళ్ళు తెరిపిస్తుందంటే, నేను దానికి సిద్ధమే. ఈ రహస్యం మీకు చెప్పగానే నేను శిలలాగా అయిపోతాను. అది చూసైనా మీరు ఊరువదలి వెళ్ళండి!"

గ్రామస్తులు హైలిబు చెప్పే కథను రెప్పార్పకుండా విన్నారు. కొంగబారి నుంచి పాముని కాపాడటం, పాము తల్లితండ్రులు తనకి కానుకగా ఇచ్చిన విలువైన రత్నం, రత్నంవల్ల పక్షులనుంచి సమస్త జీవరాసుల భాష తెలియటం దాకా వాళ్ళకు చెప్పాడు. నిన్న పక్షుల సంభాషణవల్ల గ్రామానికి రాబోయే ముప్పు పూసగుచ్చినట్టు వివరించాడు. కథ పూర్తవుతూనే హైలిబు కింది నుంచి పై దాకా శిలలా మారిపోయాడు.

తమకళ్ళముందే జరిగిన ఈ విషాదఘటనతో గ్రామస్తులు చలించి పోయారు. మూటాముల్లె సర్దుకొని పిల్లాపాప గొడ్డూ గోదాతో ఊరిజనం కొండ ఆవలిదిక్కుకు తరలిపోయారు. వారు తమ ప్రయాణంలో ఆకాశంలో కారుమబ్బులు కమ్ముకోవటం, కళ్ళు మిరిమిట్లు గొలిపేలా ఉరుములు, పిడుగులతో పెద్ద వర్షం పడటం గమనించారు. ఆ కొండ రెండుగా చీలి, దానిలోంచి పెద్ద ఎత్తున జలపాతం ఉబికివచ్చి ఆ గ్రామాన్ని నీటముంచేసింది. కొండకి ఇవతలకి రాకుండా, తాము ఇంకా అక్కడే ఉండుంటే అందరూ జలసమాధి అయ్యేవాళ్ళం అనిపించింది.

“హైలిబు గ్రామంకోసం తన ప్రాణాన్ని త్యాగం చేశాడు” అని గ్రామస్తులు కంటనీరుపెట్టారు.

* * *

కొంతకాలం గడిచింది. గ్రామస్తులు మళ్ళీ వెనుకటి తమ ఊరుకి చేరుకున్నారు. పెద్ద రాతి శిల్పంగా మారిపోయిన హైలిబు శిల్పాన్ని వాళ్ళు కనుగొన్నారు. తమ ఊరికి, హైలిబు ఆత్మత్యాగానికి గుర్తుగా ఆ శిల్పాన్ని కొండపైన ప్రతిష్ఠించారు. రాబోయే తరతరాలు ఈ శిల్పాన్ని చూస్తారు. ప్రజలకోసం ప్రాణత్యాగం చేసిన ఈ వీరుడి నుంచి వారంతా స్ఫూర్తిని పొందుతారు.

Translated by *Stephen Hallett*
Illustrated by *Ding Cong*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1808**

* * *